ప్రచురణ కాదగనిది

# భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము
# సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
# సివిల్ అప్పీలు నెంబర్లు .8321-8324/2011

కె. ఆంజనేయులు మరియు ఇతరులు ........ అప్పీలుదారు (లు)

మరియు

టి. అశోక్ రాజు మరియు ఇతరులు ......... ప్రతివాది (లు)

## తీర్పు

**భానుమతి, న్యాయమూర్తి**

(1)1 నుండి 10 మరియు 14 నుండి 21 నెంబరు గల ప్రతివాదులు ఎల్.డి.సి.లు గా ఫిబ్రవరి 1991 లో నియమించబడినారు. ప్రొబేషన్ లో ఉంచుటకు ముందు వారు 3 నెలల శిక్షణ పొందవలసి ఉండేను. యు.డి.సిలుగా పదోన్నతికై ఎల్.డి.సి.లు మరియు టైపిస్టులు ఇరువురు ఏకీకృత ఫీడర్ శ్రేణి యందున్నారు.12 వ మరియు 13వ ప్రతివాదులు తేదీ.16-07-2002నఒక మెమో ఇచ్చినారు. అట్టి మెమోలో వారు యు.డి.సి పదోన్నతి విషయంలో ఎల్.డి.సి.లు /ఆర్.సి.లకు సంబంధించి, శిక్షణా కాలము సర్వీసులో భాగంగా లెక్కించ బడునని వివరణ ఇచ్చినారు. తేదీ.16-07-2002నాటి సదరు మెమో లో ఇంకా పేర్కొన్న దేమనగా తేదీ.02-04-1994 నాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు (ఏపిఎస్ఇబి) వారు జారీ చేసిన మెమో ననుసరించిలో ఎల్.డి.సి.ల / ఆర్.సి.ల / టైపిస్టు యొక్క ఏకీకృత సీనియారిటీ జాబితా వారికి ఆయా పోస్టుల యొక్క నియామక ఎంపిక సమయంలో ఇవ్వబడిన సినియారిటీకి భంగం కలగకుండా తయారు చేయబడునని ఎల్.డి.సి.లు / ఆర్.సి.లు / టైపిస్టులు వివిధ శ్రేణులకు చెంది ప్రతి యొక్క శ్రేణికి ప్రత్యేకమైన సీనియారిటీ జాబితా కలిగియున్నారు. సదరు మెమో నందు ఇంకా వివరించినదేమనగా, వారి సీనియారిటీని ఏకీకృత చేయుటలో వారు ట్రైనీ ఎల్.డి.సి.లు / ఆర్.సి.లుగా చేరిన తేదీని ,వారి వారి శ్రేణుల్లోని సీనియారిటీకి భంగము కలగకుండా , ప్రమాణముగా తీసికొనబడునని. తేదీ.16-07-2002 నాటి మెమోలో ఇంకా చెప్పిన దేమనగా , తేదీ.02-04-1994 నాటి మెమో సరియైన దని ఎందుకనగా , అది , సీనియారిటీ కొరకు ఎల్.డి.సి.ల / ఆర్.సి.ల యొక్క ట్రైనింగ్ కాలాన్ని పరిగణలోనికి తీసుకొనుట ద్వారా వారిని పదోన్నతికి పరిగణించుటకు గాను ఎల్.డి.సి.ల / ఆర్.సి.ల / టైపిస్టు ల ఏకీకృత సీనియారిటీ జారీ

చేయబడినది. అప్పీలుదారుల వ్యధ ఏ మనగా , యు డిసి గా పదోన్నతి విషయంలో , ప్రతివాదులు వారిని అతిక్రమించినారని అది టైపిస్టులు , ఎల్.డి.సి.ల మధ్య ఇంటర్ సే సీనియారిటీ లెక్కించు ఆధారముగా జరిగినందున ,జరిగినది. అప్పీలుదారులు ,తేది. 16-07-2002 నాటి మెమో న్యాయసమ్మతము కాదని , అది శాసనపరమైన నిబంధనలకు , విరుద్ధమైనవని ప్రకటించాలని , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ ఉద్యోగనిబంధన , 26 ప్రకారం , ఎల్.డి.సి.ల / టైపిస్టుల ఏకీకృత సీనియారిటీ జాబితాను, యు.డి.సి. ఉద్యోగపదోన్నతి కొరకు, తయారు చేయవలసినదిగా ప్రతివాదులను నిర్ధేశించవలేనని ప్రార్ధించచూ రిట్ పిటిషన్ ను దాఖలు చేసిరి.

(2) గౌరవ సింగిల్ జడ్జి తేదీ.01-07-2004 నాటి ఉత్తర్వు నందు తీసుకొన్న నిర్ణయము ఏ మనగా, ఎల్‌డిసిల టైపిస్టుల ఏకీకృత సీనియారిటీ జాబితా, రెగ్యులేషన్ 26 ను అనుబంధము-IV నందలి నిబంధనలతో కలిపిచదువుతూ , తదనుగుణంగా నిర్ణయించవలసి ఉంటుంది. గౌరవ సింగల్ జడ్జి ఇంకనూ ,తేదీ.16-07-2002 నాటి మెమో , రెగ్యులేషన్ 26 ఉద్దేశించిన న్యాయస్థితికి వ్యతిరేకముగా నున్నదని మరియు తేదీ.02-04-1994 మరియు 16-07-2002 నాటి మెమోలు అధికార యంత్రాంగము ఇచ్చిన సూచనలు మాత్రమే అనియు , అట్టి అధికార యంత్రాంగము ఇచ్చిన సూచన ఆధారంగా ఏకీకృత సీనియారిటీ తయారు చేయరాదని అభిప్రాయపడిరి.

(3)ఏకసభ్య ధర్మాసనము జారీ చేసిన తీర్పు వలన వ్యధితులై, ప్రతివాదులు నెంబరు.4 నుండి 8లు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనము సమక్షములో రిట్ అప్పీలు సంఖ్యలు.1285/2004 , 2113/2004 మరియు 2114/2004 దాఖలు చేయగా ,అట్టి అప్పీళ్ళు తేది. 14-07-2006 నాటి తీర్పు ద్వారా, అనుమతించబడినవి, అట్టి తీర్పు ప్రస్తుతముసవాలు చేయబడినది.

(4) అప్పీలుదారు తరపున హాజరైనప్రాజ్ఞ న్యాయవాదిమిస్టర్ కృష్ణ కె.ఆర్. సింగ్ , మరియు ప్రతివాదుల తరపున హాజరైన ప్రాజ్ఞ న్యాయవాదిమిస్టర్ ఎస్. సదాశివ రెడ్డి ,వాదనలను మేము విని‌నాము. ప్రతివాదులు నెంబరు.11 నుండి 13 వారితరపున హాజరైన, ప్రాజ్ఞ న్యాయవాది మిస్టర్. డి. అభినవ్ రావుల వాదనను కూడా మేము విని‌నాము ,మరియు సవాలు చేయబడిన తీర్పు(లు) రికార్డులో ఉన్న సాక్ష్యాధారలనుకూడా పరిశీలించినాము.

(5) తేది.14-05-1992 ఎం.ఎస్.57 ప్రకారం , ఎల్.డి.సి.లు,టైపిస్టులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లను కేటగిరీ 4(బి)లోనికి , జత చేయబడినారు , మరియు అప్పటి నుండి నిబంధన 26ను వర్తింపు చేయుట , అసాధ్యమైపోయినది. ఆ సందర్భంలో తేది. 02-04-1994 మెమోను బోర్డు జారీ చేసినది. అధికారిక కరస్పా ండెంటుల ప్రకారం , అట్టి మెమో లేకుండా ఏకీకృత సీనియారిటీ

సేకరింపు జరిగేది కాదు.విద్యుత్ సరఫరా చట్టములోని సెక్షన్ 79 ప్రకారము , ప్రకటనల రూపములో, నిబంధనలు జారీ చేయు అధికారము సంస్థ కలిగియున్నది. విద్యుత్ సరఫరా చట్టం అందలి సెక్షన్ 79 క్రింద ఇవ్వబడిన తన అధికారములను వినియోగిస్తూ బోర్డు తేదీ.02-04-1994 నాటి మెమో జారీ చేసినది. తేది. 02-04-1994న ఆమోదించబడిన మెమోకు , తేది. 16-02-2002న ఎస్.పి.డి.సి. జారీ చేసిన మెమోకు అనుక్రమము మాత్రమే , ఏదైతే ఏకీకృత సీనియారిటీ జాబితా తయారు చేయుటకు అవసరమో అట్టి దాని యొక్క సరియైన అమలు కొరకు మాత్రమే చేయబడినది.

(6)నిబంధన 26 ప్రకారం సీనియారిటీ నిర్ణయించవల్సి ఉంటుందనేది అప్పీలుదారుల ఆవేదన రెగ్యులేషన్ 26 , వారి అంతర్గతసీనియారిటీ విషయానికి సంబంధించినది కాదు. ఎల్.డి.సి.లకుసంబంధించినంతవరకు, అక్కౌంటు సెక్షను మరియు వివిధ సెక్షన్లలలో నియమించబడినఎల్.డి.సి.లుజనరల్ మరియు సిబ్బంది విభాగములలో నియమింపబడిన వారికి విరుద్ధముగాప్రొబేషన్ ప్రారంభానికి ముందు , ట్రైనింగ్ పొందవల్సి ఉండును కేవలం వారు ట్రైనింగుపొందవల్సి ఉండు కారణము వలన , ట్రైనింగు పూర్తియైన పిదప వారు విధులలో చేరిన తేది నుండి వారి , సీనియారిటీ లెక్కింపరాదు.వారు ట్రైనింగ్ పూర్తి చేసిన తరువాత ఉద్యోగంలో చేరిన తేదీని వారి సీనియారిటీ లెక్కించుటకై పరిగణలోనికి తీసుకొన్నచో అది వారికి తీవ్రమైన నష్టము కలిగించును.

(7) సవాలు చేయబడిన తీర్పులో , సాధారణ నిబంధనల క్రింద గాని లేక ప్రత్యేక నిబంధనలలో గాని, ఏకీకృత సీనియారిటీ జాబితాతో వ్యవహరించు ఎటువంటి నిబంధన లేదని , ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడినది. కావున ఏకీకృత సీనియారిటీ జాబితా తయారు చేయుటకు , పూర్వపుఎపి.ఎస్.ఇబిచే తేది. 02-04-1994న మెమో జారీ చేయబడినది ,పూర్వపుఎపి.ఎస్.ఇబి చేజారీ చేయబడిన వివరణ ఏదైతే తేది. 02-04-1994 మెమోగా ఉన్నదో దాని క్రమానుగత తేది. 16-07-2002నాటి మెమో మాత్రమే.

(8) సవాలు చేయబడిన ఉన్నత న్యాయస్థానము యొక్కద్విసభ్య ధర్మాసనము తీర్పులోని సంగతమైన భాగమును క్రింది విధంగా ఉదహరించబడేనది :
" 27. క్లుప్తముగా ,సాధారణ నిబంధనల క్రింద గానిలేక ప్రత్యేక నిబంధనలలో గాని ,ఏకీకృత సీనియారిటీ జాబితాతో వ్యహరించు ఎటువంటి నిబంధన లేదు , అందువలన తేది. 02-04-1994 మెమో క్రింద , పూర్వపు ఎపిఎస్ఇబి ,ఏకీకృత సీనియారిటీ జాబితా తయారు చేయుటకు,మార్గదర్శకాలను జారీ చేసినది ఇది ఏ విధముగా నిబంధన 26తోవిభేధించుచున్నదో, మేము కనుగొన లేకున్నాము. నిబంధనలు 10(8), (ఎ), 23 (ఎ) మరియు 8లను సమగ్రముగా చదువుట వలనప్రత్యక్షముగా స్పష్టముఅగునది ఏమనగా వివిధశ్రేణులను ఏకీకృతించుటలోను ,

మరియు వారి మధ్య సీనియారిటీ జాబితా తయారు చేయునప్పుడు ,ఉద్యోగ నియామక అధికారులు(ప్రొబేషను ప్రార ంభపు తేదినినిర్ణయించవలెను. నిబంధన 25 (ఎ) మరియు (బి) క్రింది శాసనపరమైన అధికారములను వి నియోగించుటచేత,ట్రైనింగుకాలమునుకూడా కలుపుకొనుట చేత,ఆవిధముగాచేసినారు. నియామకమునకు గాని పదోన్నతికి గాని,సంస్థ,ఆమోదించబడిన అభ్యర్థుల జాబితాను తయారుచేయవలెను. నిబంధనల యొక్క ఎట్టి ఉల్లంఘన లేకుండా,నిబంధన 25 (ఎ) క్రింద ఉద్యోగనియామకఅధికారులు,నివేదననువినియోగించుట సముచితమైన / వివేచనఆధారముగా ఉన్నప్పుడు,విద్యుత్(సరఫరా) చట్టం,1948( ప్రభుత్వగెజిట్లో ప్రచురించలేదు )నందలివిభాగము 79(సి)క్రింద, ఉద్దేశించబడిన పద్ధతిని అనుసరించ లేదను కారణము మీద ,జాబితాను రద్దు చేయజాలరు ."

(9) ద్విసభ్య ధర్మసనము తీసుకున్న అభిప్రాయముతో మేము ఏకీభవించుచున్నాము మరియు సవాలు చేయబడిన ఉత్తర్వు (లు)తోకలుగచేసుకొనుటకు మాకు ఎటువంటి ఆధారము కనుపించుటలేదు అప్పీళ్లు ఆ ప్రకారంగా కొట్టి వేయబడినవి.

............... న్యాయమూర్తి
(ఆర్. భానుమతి)

............... న్యాయమూర్తి
(ఎ.ఎస్. బోపన్న)

న్యూఢిల్లీ,
జులై 24, 2019.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.